16-11-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - భారత్ ఏదైతే వజ్రతుల్యంగా ఉండేదో, అది పతితంగా అవ్వడం వలన నిరుపేదగా అయ్యింది, దీనిని మళ్ళీ పావనంగా, వజ్రతుల్యంగా తయారుచేయాలి, మధురమైన దైవీ వృక్షము యొక్క అంటు కట్టాలి"

ప్రశ్న:- తండ్రి కర్తవ్యం ఏమిటి, అందులో పిల్లలు సహాయకులుగా అవ్వాలి?

జవాబు:- మొత్తం విశ్వంపై ఒకే దైవీ గవర్నమెంట్ ను స్థాపన చేయడము, అనేక ధర్మాల వినాశనాన్ని మరియు ఒకే సత్య ధర్మ స్థాపనను చేయడము - ఇదే తండ్రి కర్తవ్యము. పిల్లలైన మీరు ఈ కార్యంలో సహాయకులుగా అవ్వాలి. ఉన్నత పదవిని పొందేందుకు పురుషార్థం చేయాలి, అంతేకానీ మేము స్వర్గంలోకైతే వెళ్తాము కదా అని అనుకోకూడదు.

పాట:- నీవే తల్లివి, తండ్రివి... (తుమ్హీ హో మాతా, పితా...)

ఓం శాంతి. ప్రపంచంలోని మనుష్యులు - నీవే తల్లివి, తండ్రివి... అని పాడుతారు. కానీ ఇలా ఎవరి గురించి పాడుతారు అనేది వారికి తెలియదు. ఇది కూడా విచిత్రమైన విషయము. కేవలం నామమాత్రంగా అలా అనేస్తారు. అసలు ఈ మాత-పిత ఎవరు అనేది పిల్లలైన మీ బుద్ధిలో ఉంది. వీరు పరంధామ నివాసి. పరంధామము ఒక్కటే ఉంది, సత్యయుగాన్ని పరంధామము అని అనరు. సత్యయుగమైతే ఇక్కడ ఉంటుంది కదా. మనమందరమూ పరంధామంలో నివసించేవారము. ఆత్మలమైన మనం పరంధామము, నిర్వాణ దేశము నుండి ఈ సాకార సృష్టిలోకి వస్తామని మీకు తెలుసు. స్వర్గము అనేది పైనేమీ లేదు. మీరు కూడా పరంధామం నుండే వస్తారు. ఆత్మలమైన మనం శరీరము ద్వారా పాత్రను అభినయిస్తున్నామని పిల్లలైన మీకు ఇప్పుడు తెలుసు. ఎన్ని జన్మలు తీసుకుంటాము, పాత్రను ఎలా అభినయిస్తాము అనేది ఇప్పుడు తెలుసు. వారు దూరదేశ నివాసి, పరాయి దేశంలోకి వచ్చారు. పరాయి దేశమని ఎందుకు అంటారు? మీరు భారత్ లోకే వస్తారు కదా. కానీ మొట్టమొదట మీరు తండ్రి ద్వారా స్థాపించబడిన స్వర్గంలోకి వస్తారు, తర్వాత అది నరకముగా, రావణ రాజ్యంగా అవుతుంది. అనేక ధర్మాలు, అనేక గవర్నమెంటులు ఏర్పడతాయి. మళ్ళీ తండ్రి వచ్చి ఒకే రాజ్యాన్ని తయారుచేస్తారు. ఇప్పుడైతే ఎన్నో గవర్నమెంటులు ఉన్నాయి. అందరూ కలిసి ఒకటి అవ్వాలి అని అంటూ ఉంటారు. ఇప్పుడు అందరూ కలిసి ఒకటి అవ్వడము - ఇది ఎలా సాధ్యము? 5000 సంవత్సరాల క్రితం భారత్ లో ఒకే గవర్నమెంట్ ఉండేది, వరల్డ్ ఆల్మైటీ అథారిటీ గా లక్ష్మీ-నారాయణులు ఉండేవారు. విశ్వంలో రాజ్యం చేసే అథారిటీ ఇంకెవ్వరూ లేరు. అన్ని ధర్మాలు ఒకే ధర్మంలోకి రాలేవు. స్వర్గంలో ఒకే గవర్నమెంట్ ఉండేది, అందుకే - అందరూ కలిసి ఒకటి అవ్వాలి అని అంటారు. ఇప్పుడు తండ్రి అంటారు - నేను మిగిలినవాటన్నింటినీ వినాశనం చేయించి ఒక్క ఆది సనాతన దైవీ గవర్నమెంట్ ను స్థాపన చేస్తున్నాను. మీరు కూడా అంటారు కదా - సర్వశక్తివంతుడైన వరల్డ్ ఆల్మైటీ అథారిటీ యొక్క డైరెక్షన్ అనుసారంగా మేము భారత్ లో ఒకే దైవీ గవర్నమెంట్ యొక్క రాజ్యాన్ని స్థాపన చేస్తున్నాము అని. దైవీ గవర్నమెంట్ తప్ప ఇంకెక్కడా ఒకే గవర్నమెంట్ అనేది ఉండదు. 5000 సంవత్సరాల క్రితం భారత్ లో మరియు మొత్తం విశ్వంలో ఒక్క దైవీ గవర్నమెంట్ యే ఉండేది, ఇప్పుడు తండ్రి - విశ్వంలోని దైవీ గవర్నమెంట్ ను మళ్ళీ స్థాపన చేయడానికి వచ్చారు. పిల్లలైన మనం వారికి సహాయకులము. ఈ రహస్యం గీతలో ఉంది. ఇది రుద్ర జ్ఞాన యజ్ఞము. రుద్రుడు అని నిరాకారుడిని అంటారు, కృష్ణుడిని అలా అనరు. రుద్రుడు అన్న పేరు నిరాకారునిదే. మనుష్యులు అనేక పేర్లు విని, రుద్రుడు పేరు మరియు సోమనాథుడు పేరు అని భావిస్తారు. ఇప్పుడు ఒకే దైవీ గవర్నమెంట్ స్థాపన అవ్వనున్నది. స్వర్గములోకైతే వెళ్తాము కదా అని కేవలం ఇందులోనే సంతోషపడిపోకూడదు. చూడండి, నరకంలో పదవుల కోసం ఎంతగా కష్టపడతారు. ఒకటేమో పదవి లభిస్తుంది, ఇంకొకటి ఎంతగానో సంపాదిస్తారు. భక్తులకైతే భగవంతుడు ఒక్కరే ఉండాలి, లేకపోతే భ్రమిస్తారు. ఇక్కడైతే అందరినీ భగవంతుడు అని అనేస్తారు, అనేకులను అవతారముగా భావిస్తారు. తండ్రి అంటారు - నేనైతే ఒక్కసారి మాత్రమే వస్తాను. పతిత-పావనా రండి అని పాడుతారు కూడా. మొత్తం ప్రపంచమంతా పతితంగా ఉంది, అందులోనూ భారత్ ఎక్కువ పతితంగా ఉంది. భారత్ యే నిరుపేదగా ఉంది, భారత్ యే వజ్రతుల్యంగా ఉండేది. మీకు కొత్త ప్రపంచంలో రాజ్యం లభించనున్నది. కావున తండ్రి అర్థం చేయిస్తారు - కృష్ణుడిని భగవంతుడు అని అనలేరు. భగవంతుడు అని ఒక్క నిరాకారుడైన పరమపిత పరమాత్మనే అంటారు, వారు జనన-మరణ రహితుడు. మనుష్యులైతే - వారూ భగవంతుడే, మేమూ భగవంతుడే, ఇక్కడికి కేవలం సంతోషాలను జరుపుకోవడానికి వచ్చాము అని అంటారు. ఎంతో నిమగ్నమై ఉంటారు. ఎక్కడ చూసినా నీవే నీవు, నీ రూపమే ఉంది, నేనే నీవు, నీవే నేను అని

అంటూ నాట్యం చేస్తూ ఉంటారు. వారికి వేలాది మంది అనుచరులు ఉన్నారు. తండ్రి అంటారు - భక్తులు భగవంతుడిని ఆరాధిస్తూ ఉంటారు. భక్తిలో భావనతో పూజ చేస్తారు. బాబా అంటారు - నేను వారికి సాక్షాత్కారం చేయిస్తాను. కానీ వారు నన్ను కలుసుకోరు. నేను స్వర్గ రచయితను. అలాగని వారికి స్వర్గ వారసత్వాన్ని ఇస్తానని కాదు. భగవంతుడైతే ఒక్కరే. తండ్రి అంటారు - అందరూ పునర్జన్మలు తీసుకుంటూ-తీసుకుంటూ అబలలుగా అయిపోయారు. ఇప్పుడు నేను పరంధామం నుండి వచ్చాను. నేను ఏ స్వర్గాన్ని అయితే స్థాపన చేస్తానో, అందులోకి నేను రాను. చాలా మంది మనుష్యులు - మేము నిష్కామ సేవ చేస్తాము అని అంటారు కానీ కోరుకున్నా, కోరుకోకపోయినా ఫలమైతే తప్పకుండా లభిస్తుంది. దానం చేస్తున్నారు కావున ఫలం తప్పకుండా లభిస్తుంది కదా. మీరు షావుకారులుగా అయ్యారు, ఎందుకంటే గతంలో దానపుణ్యాలు చేసారు. ఇప్పుడు మీరు పురుషార్థం చేస్తారు, ఎంతగా పురుషార్థం చేస్తారో, అంతగా భవిష్యత్తులో ఉన్నత పదవిని పొందుతారు. ఇప్పుడు మీకు భవిష్య జన్మ-జన్మల కొరకు మంచి కర్మలు నేర్పించడం జరుగుతుంది. మనుష్యులు మరుసటి జన్మ కోసం చేస్తారు. మళ్ళీ ఇదంతా గత కర్మల ఫలము అని అంటారు. సత్య-త్రేతాయుగాలలో ఇలా అనరు. 21 జన్మల కొరకు కర్మల ఫలము ఇప్పుడు తయారుచేయించడం జరుగుతుంది. సంగమయుగంలోని పురుషార్థం యొక్క ప్రారబ్ధం 21 తరాలు కొనసాగుతుంది. నేను మీకు ఎటువంటి ప్రారబ్ధాన్ని తయారుచేస్తానంటే, దాని ద్వారా మీరు 21 జన్మలు సుఖంగా ఉంటారు అని సన్యాసులు అనలేరు. మంచి లేక చెడు ఫలమైతే భగవంతుడే ఇవ్వాలి కదా. ఒకే ఒక్క పొరపాటు జరిగింది, అదేమిటంటే - కల్పం యొక్క ఆయుష్షును పెంచేసారు. కల్పము 5000 సంవత్సరాలు అని అనేవారు చాలామంది ఉన్నారు. మీ వద్దకు ముసల్మానులు వచ్చారు, వారు - కల్పము యొక్క ఆయుష్షు తప్పకుండా 5000 సంవత్సరాలేనని అన్నారు. వారు ఇక్కడి విషయాలు విని ఉంటారు. చిత్రాలైతే అందరి వద్దకు వెళ్తాయి, అలాగని అందరూ ఒప్పుకుంటారా. ఇది రుద్ర జ్ఞాన యజ్ఞమని, దీని ద్వారా ఈ వినాశ జ్వాల వెలువడిందని మీకు తెలుసు. ఇక్కడ సహజ రాజయోగాన్ని నేర్పించడం జరుగుతుంది. కృష్ణుని ఆత్మ ఇప్పుడు అంతిమ జన్మలో శివుడి నుండి (రుద్రుడి నుండి) వారసత్వాన్ని తీసుకుంటుంది, ఆ ఆత్మ ఇక్కడ కూర్చుని ఉంది. బాబా పేరు మరియు ఇతను పేరు. బ్రాహ్మణులకు తినిపించేటప్పుడు ఆత్మను పిలుస్తారు కదా. అప్పుడు ఆ ఆత్మ బ్రాహ్మణుడిలోకి వచ్చి మాట్లాడుతుంది. తీర్థ స్థానాలకు ప్రత్యేకంగా వెళ్ళి మరీ పిలుస్తారు. ఇప్పుడు ఆ ఆత్మ వెళ్ళి ఎంత కాలమైంది, మరి ఆ ఆత్మ ఎలా వస్తుంది, ఏం జరుగుతుంది? నేను చాలా సుఖంగా ఉన్నాను, ఫలానా ఇంట్లో జన్మ తీసుకున్నాను అని ఆ ఆత్మ చెప్తుంది. అక్కడ ఏమి జరుగుతుంది? ఆ ఆత్మ శరీరం నుండి బయటకు వచ్చి అక్కడికి వచ్చిందా? తండ్రి అర్థం చేయిస్తారు - నేను భావనకు ఫలాన్ని ఇస్తాను, వారు సంతోషపడతారు. ఇది కూడా డ్రామాలోని రహస్యము. మాట్లాడుతున్నారు అంటే ఆ పాత్ర నడుస్తుంది. ఎవరైనా మాట్లాడకపోతే, అది నిశ్చయించబడి లేదు అని అర్థము. తండ్రి స్మృతిలో ఉన్నట్లయితే వికర్మలు వినాశనమవుతాయి, ఇంకే ఉపాయమూ లేదు. ప్రతి ఒక్కరూ సతో, రజో, తమోలలోకి రావాల్సిందే. తండ్రి అంటారు - మిమ్మల్ని కొత్త ప్రపంచానికి యజమానులుగా చేస్తాను. నేను మళ్ళీ పరంధామం నుండి పాత ప్రపంచంలోకి, పాత తనువులోకి వస్తాను. ఇతను పూజ్యునిగా ఉండేవారు, పూజారిగా అయ్యారు, మళ్ళీ పూజ్యునిగా అవుతారు. 'తతత్వం'. మిమ్మల్ని కూడా అలాసే తయారుచేస్తాను. మొదటి నంబరు పురుషార్థులు వీరు. అందుకే కదా మాతేశ్వరి, పితాశ్రీ అని అంటారు. మీరు సింహాసనాధికారులుగా అయ్యే పురుషార్థాన్ని చేయండి అని తండ్రి కూడా అంటారు. ఈ జగదాంబ అందరి కామనలను పూర్తి చేస్తారు. తల్లి ఉన్నారంటే తండ్రి కూడా ఉంటారు, అలాగే పిల్లలు కూడా ఉంటారు. మీరు అందరికీ మార్గాన్ని తెలియజేస్తారు, మీ కామనలన్నీ సత్యయుగంలో పూర్తి అవుతాయి. బాబా అంటారు - ఇంట్లో ఉంటూ కూడా ఒకవేళ పూర్తిగా యోగాన్ని జోడించినట్లయితే, ఇక్కడ ఉన్నవారికన్నా ఉన్నత పదవిని పొందగలరు.

బంధనంలో ఉన్నవారు ఎంతోమంది ఉన్నారు. బాబా రాత్రి కూడా హోమ్ మినిస్టర్ కు అర్థం చేయించారు కదా - ఈ అబలలపై అత్యాచారాలు జరగకుండా ఉండేందుకు ఏదైనా ఉపాయాన్ని రచించాలి అని. కానీ ఎప్పుడైతే 2-4 సార్లు వింటారో, అప్పుడు వారికి ఆలోచన నడుస్తుంది. వారి భాగ్యంలో ఉంటే ఈ మాట స్వీకరిస్తారు. ఈ జ్ఞానం చాలా గమ్మత్తైనది కదా. సిక్కు ధర్మం వారికి కూడా తెలిస్తే - మనుష్యుల నుండి దేవతలుగా... ఎవరు తయారుచేసారు అన్నది అర్థమవుతుంది. ఏక్ ఓంకార్ సత్ నామ్. ఇది వారి మహిమే కదా. వారు అకాలమూర్తి. బ్రహ్మతత్వము వారి సింహాసనము. సింహాసనాన్ని వదిలి రండి అని అంటారు కదా. తండ్రి కూర్చుని అర్థం చేయిస్తారు, నాకు మొత్తం సృష్టి యొక్క ఆదిమధ్యాంతాల గురించి తెలుసు, అంతేకానీ అందరి హృదయాల గురించి తెలుసు అని కాదు. సద్గతిలోకి తీసుకువెళ్ళండి అని భగవంతుడిని తలచుకుంటారు. బాబా అంటారు - నేను వరల్డ్ ఆల్మైటీ దైవీ గవర్నమెంట్ ను స్థాపన చేస్తున్నాను. ఈ విభజనలు ఏవైతే జరిగాయో, ఇవన్నీ తొలగిపోతాయి. మన దేవీ-దేవతా ధర్మానికి చెందినవారు ఎవరైతే ఉన్నారో, వారి అంటునే కట్టాలి. వృక్షమైతే ఎంతో పెద్దది. అందులో మధురాతి-మధురమైనవారు

దేవీ-దేవతలు. మళ్ళీ వారి అంటును కట్టాలి. ఇతర ధర్మాల వారెవరైతే వస్తారో, వారేమీ అంటు కట్టరు.

అచ్ఛా, ఈ రోజు సద్గురువారము. తండ్రి అంటారు - పిల్లలూ, శ్రీమతంపై నడుస్తూ పవిత్రంగా అయినట్లయితే నాతో పాటు తీసుకువెళ్తాను. ఇక ఆ తర్వాత మకమల్ రాణిగా (సత్యయుగ రాణిగా) అయినా అవ్వండి, సిల్క్ రాణిగా (త్రేతాయుగ రాణిగా) అయినా అవ్వండి. వారసత్వాన్ని తీసుకోవాలనుకుంటే నా మతంపై నడవండి. స్మృతి ద్వారానే మీరు అపవిత్రమైనవారి నుండి పవిత్రమైనవారిగా అవుతారు. అచ్ఛా, బాప్ దాదా మరియు మధురమైన మమ్మా యొక్క సికీలధే పిల్లలకు ప్రియస్మృతులు మరియు సలాం-మాలేకమ్.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సంగమయుగ పురుషార్థపు ప్రారబ్ధము 21 జన్మలు కొనసాగనున్నది - ఈ విషయాన్ని స్మృతిలో ఉంచుకుని శ్రేష్ఠ కర్మలు చేయాలి. జ్ఞాన దానము ద్వారా తమ ప్రారబ్ధాన్ని తయారుచేసుకోవాలి.

2. మధురమైన దైవీ వృక్షము యొక్క అంటు కట్టబడుతోంది, అందుకే అతి మధురంగా తయారవ్వాలి.

వరదానము:- బ్రాహ్మణ జన్మ యొక్క విశేషతను మరియు విచిత్రతను స్మృతిలో ఉంచుకొని సేవ చేసే సాక్షీ భవ

ఈ బ్రాహ్మణ జన్మ దివ్యమైన జన్మ. సాధారణ జన్మ కల ఆత్మలు తమ బర్త్ డే ను వేరుగా జరుపుకుంటారు, మ్యారేజ్ డే ను, ఫ్రెండ్స్ డే ను వేరుగా జరుపుకుంటారు, కానీ మీకు బర్త్ డే కూడా అదే, అలాగే మ్యారేజ్ డే, మదర్ డే, ఫాదర్ డే, ఎంగేజ్మెంట్ డే... అన్నీ ఒకటే ఎందుకంటే మీ అందరి ప్రతిజ్ఞ ఏమిటంటే - ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ లేరు. కావున ఈ జన్మ యొక్క విశేషతను మరియు విచిత్రతను స్మృతిలో ఉంచుకుని సేవా పాత్రను అభినయించండి. సేవలో ఒకరికొకరు సహచరులుగా అవ్వండి కానీ సాక్షీగా అయ్యి సహచరులుగా అవ్వండి. కొద్దిగా కూడా ఎవరి పట్ల విశేషమైన ఆకర్షణ ఉండకూడదు.

స్లోగన్:- ఎవరి జీవితంలోనైతే నిర్మానత మరియు అథారిటీ యొక్క బ్యాలెన్స్ ఉంటుందో, వారే నిశ్చింతా చక్రవర్తులు.

మాతేశ్వరిగారి మధుర మహావాక్యాలు

ఆత్మ-పరమాత్మలో అంతరము, బేధము

ఆత్మ మరియు పరమాత్మ చాలా కాలము వేరుగా ఉన్నారు, సద్గురువు మధ్యవర్తిగా లభించినప్పుడు సుందరమైన మేళా జరిగింది... మనము ఈ మాట అన్నప్పుడు దాని యథార్థ అర్థమేమిటంటే - ఆత్మ, పరమాత్మ నుండి చాలా కాలం వేరుగా ఉంది. చాలా కాలమంటే అర్థము - చాలా కాలం నుండి ఆత్మ పరమాత్మకు వేరుగా ఉంది, కావున ఈ మాట బట్టి ఏమి ఋజువు అవుతుందంటే - ఆత్మ మరియు పరమాత్మ వేరు-వేరు. ఇరువురికీ మధ్యన బేధము ఉంది కానీ ప్రపంచంలోని మనుష్యులు పరిచయం లేని కారణంగా, వారు ఈ మాట అర్థాన్ని ఇలా చెప్తారు - ఆత్మనైన నేనే పరమాత్మను కానీ ఆత్మపై మాయ ఆవరించి ఉన్న కారణంగా తన అసలు స్వరూపాన్ని మర్చిపోయింది, ఆవరించి ఉన్న మాయ తొలగిపోయినప్పుడు ఆ ఆత్మనే పరమాత్మ అని అంటారు. ఇలా వారు ఆత్మ వేరు అని ఈ అర్థంతో చెప్తారు. మరికొందరు ఏ అర్థముతో చెప్తారంటే - ఆత్మనైన నేనే పరమాత్మను కానీ ఆత్మ తనను తాను మర్చిపోయిన కారణంగా దుఃఖమయంగా అయిపోయింది, ఎప్పుడైతే ఆత్మ మళ్ళీ తనను తాను గుర్తించి శుద్ధంగా అవుతుందో, అప్పుడు ఆత్మ పరమాత్మలో కలిసి ఒకటిగా అయిపోతుంది అని అంటారు. ఇలా వారు ఈ అర్థంతో ఆత్మ వేరు అని చెప్తారు. కానీ మనకు తెలుసు - ఆత్మ పరమాత్మ ఇరువురూ వేరు-వేరు. ఆత్మ పరమాత్మగానూ అవ్వలేదు, అలాగే ఆత్మ పరమాత్మలో కలిసి ఒకటిగానూ అవ్వలేదు, అలానే పరమాత్మపై ఎటువంటి ఆవరణ జరుగదు.